# కాలేయ రక్షణపై అవగాహన పెంచుకోండి

## ప్రజలకు మియాట్ పిలుపు .. 'లివర్ జిమ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమం



మియాట్ గోల్డ్ స్టాండర్డ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్ లోగోను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ మల్లికా శ్రీనివాసన్, మియాట్ లివర్‌వింగ్ డాక్టర్లు

**కోడంబాక్కం:** మానవ శరీరంలో పునరుత్పత్తి అయ్యే ఏకైక అవయవమైన కాలేయం రక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని మియాట్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి ప్రజలకు పిలుపునిచ్చింది. 90శాతం వ్యాధి తీవ్రత పెరిగే వరకు కాలేయ సంబంధ వ్యాధుల లక్షణాలు గుర్తించలేమని, ఇటువంటి పరిస్థితుల్లో కాలేయం గురించి తెలుసుకోవడం అత్యవసరమని మియాట్ వైద్యులు సూచించారు. వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ డే సందర్భంగా స్థానిక నందంబాక్కంలోని మియాట్ ఆసుపత్రిలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో కాలేయం రక్షణపై అవగాహన పెంచేందుకు రెండు కొత్త పథకాలను కూడా ప్రవేశపెట్టారు. 'మీ కాలేయాన్ని తిరిగి పూర్తి ఆకృతిలోకి తెచ్చుకోండి' అనే నినాదంతో మన సొంత కాలేయ రక్షణకుగాను మియాట్ లివర్ జిమ్, కాలేయ వ్యాధి చికిత్సలకు సంబంధించిన మియాట్ నిబద్ధత, అంకితభావానికి నిదర్శనంగా మియాట్ గోల్డ్ స్టాండర్డ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్ (ఎంజీఎస్‌టీ)లను ఈ కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మియాట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పృథ్వి మోహన్‌దాస్ మాట్లాడుతూ, వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే వైద్యం చేయించుకునేందుకు వైద్యులతో సహా సాధారణ ప్రజలు సిద్ధంగా లేరని, ఇటువంటి పరిస్థితుల్లో వ్యాధి లక్షణాలను గుర్తించలేని కాలేయ సంబంధ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే కాలేయ ఆరోగ్య రక్షణపై అవగాహన అవసరమని సూచించారు. ప్రజల్లో కాలేయ రక్షణపై అవగాహన పెంపొందించడం ద్వారా కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలను తగ్గించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మియాట్ కాలేయ విభాగం ప్రధాన వైద్యులు ఆర్.సురేంద్రన్ మాట్లాడుతూ, కాలేయ మార్పిడి కంటే మరమ్మతు చేయడానికే ప్రాధాన్యం ఇస్తుందని, పరిస్థితులు చేయిదాటితేనే కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు జరుపుతామని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమతుల్య ఆహారం, ఆల్కహాల్‌కి, కొవ్వు పదార్థాలకి దూరంగా ఉండడం, సమబరువు, పరిమిత ఔషధాల వినియోగం వంటి చర్యలతో కాలేయ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ఆయన సూచించారు. అనంతరం గ్యాస్ట్రో ఎంట్రాలజీ స్పెషలిస్ట్ డా. మిరియం థామస్ ప్రసంగిస్తూ.. 2025 నాటికి కాలేయ వ్యాధిగ్రస్తుల్లో భారత్ అగ్రస్థానానికి చేరుకునే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. మద్యపానం, స్థూలకాయం, జీవనశైలిలో మార్పులు కాలేయ వ్యాధులకు కారణమవుతున్నాయని, ప్రజలు కాలేయ ఆరోగ్య రక్షణపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరమని సూచించారు.

### అలరించిన అవగాహన క్విజ్...

మియాట్ కాలేయ అవగాహన కార్యక్రమంలో భాగంగా పాపులర్ టీవీ వ్యాఖ్యాత ఈరోడ్డు శరవణన్‌చే నిర్వహించిన క్విజ్ కార్యక్రమం ఆహూతులకు వినోదంతోపాటు కాలేయ రక్షణపై అవగాహన కల్గించింది. తనదైన శైలిలో ఆహూతులను నవ్విస్తూనే కాలేయ రక్షణపై అవగాహన పెంచే ప్రయత్నం చేశారు వ్యాఖ్యాత. అలాగే కాలేయం దెబ్బతినకుండా ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలియజేస్తూ చెఫ్ శరవణన్ నేతృత్వంలో అవగాహన కల్పించారు. అనంతరం మియాట్‌లో కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకున్న పలువురు తమ అనుభవాలను పంచుకున్నారు.

# లెదర్ ఎగ్జిబిషన్ ప్రారంభం